

## మండలంలో సంవృద్ధిగా యూరియా

### అశ్వారావుపేట సహాయ వ్యవసాయ సంచాలకులు పి రవికుమార్

**దమ్మపేట, జనవరి 02:** మల్లారం రైతు వేదిక లో యాసంగి పంటల సాగు, ఎరువుల లభ్యతపై అశ్వారావుపేట సహాయ వ్యవసాయ సంచాలకులు పి. రవికుమార్ శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం నందు ఆయన మాట్లాడుతూ యాసంగి 2026 సీజన్ లో అశ్వారావుపేట డివిజన్లో వరి పంట 9144 ఎకరాలు, మొక్కజొన్న10009 ఎకరాలలో, వేరుశనగ పంట 2098 ఎకరాల్లో, పొగాకు 2255 ఎకరాలలో, ఇతర పంటలు 1681 ఎకరాల్లో సాగవుతున్నాయని, మొత్తం పంటల సాగు 25198 ఎకరాల్లో సాగు అవుతుందని, ఇంకా సాగు విస్తీర□ం పెరిగే అవకాశం ఉందని, దీనికి సంబంధించి ముఖ్యంగా ఎరువుల లభ్యత ప్రైవేటు, సహకార సంఘాల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని, ముఖ్యంగా యూరియా ఎరువు ఎప్పటికప్పుడు పంటల పెరుగుదల దశల ను బట్టి రైతులకు అందుబాటులో ఉంచడం జరుగుతుందని, మొత్తం 8200 బస్తాలు గత నెల వరకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా వ్యవసాయ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్క రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ను తప్పనిసరిగా సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా కానీ, అందుబాటులో ఉన్న మీసేవ కేంద్రాల ద్వారా గాని తప్పనిసరిగా చేయించుకుని, తద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఎటువంటి ఆటంకం లేకుండా పొందవచ్చని, ప్రతి ఒక్క రైతు కూడా రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సింది గా కోరారు. ఈ సమావేశంలో దమ్మపేట మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు వినోద్, దీప్తి పాల్గొన్నారు.



### దమ్మపేట రెవెన్యూ కార్యాలయానికి

## తహసీల్దార్‌ను నియమించండి

- బిజెపి పార్టీ డిమాండ్
- తహసీల్దార్ లేకపోవడంతో ఇబ్బంది పడుతున్న సామాన్య ప్రజలు, రైతులు

**దమ్మపేట, జనవరి 02:** దమ్మపేట మండల రెవెన్యూ కార్యాలయానికి తహసీల్దార్ ను నియమించాలని మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. చాలా కాలం నుంచి తహసీల్దార్ ను నియమించకపోవడం వల్ల సామాన్య ప్రజలు, రైతులు ఇబ్బంది పడుతున్నారని, ప్రస్తుతం తహసిల్దార్ లేక చాలా రోజులు అవుతుందని, ఇక్కడ పని చేస్తున్న తహసీల్దార్ లు వచ్చిన కొన్ని రోజులకే మారుతూ ఉండడం లేదా వేరే దగ్గరకు బదిలీ అవడం అలవాటు గా మారిందని, ముగ్గురు మంత్రులు ఉన్న ఉమ్మడి జిల్లాలలో ఇలాంటి పరిస్థితి ఏంటి అని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని, తక్షణమే ఉన్నత స్థాయి అధికారులు, మంత్రులు స్పందించి పూర్తి స్థాయిలో తహసీల్దార్ ను నియమించాలని బిజెపి పార్టీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నియోజకవర్గం నాయకులు తంబళ్ల రవి, బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిపూళ్ల శ్రీనివాసరావు, కొలికపోగు ముసలయ్య, పసుపులేటి నాగరాజు, సోయం వెంకట్, మహిళా నాయకులు కారం రత్నకుమారి, ఆళ్ల సుజాత, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



### గ్రామ శుభ్రతకు సర్పంచ్ గుజ్జుల శ్రీనివాసరావు

## స్వయం పర్యవేక్షణ

**దమ్మపేట, జనవరి 02:** మండల పరిధిలోని మందలపల్లి గ్రామపంచాయతీ లో జరుగుతున్న పారిశుధ్య కార్యక్రమాన్ని సర్పంచ్ గుజ్జులా శ్రీనివాసరావు స్వయంగా పర్యవేక్షించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా, సుందరంగా తీర్చి దిద్దాలానే లక్ష్యంతో గ్రామంలోని ప్రధాన రహదారుల ప్రక్కన పేరుకుపోయిన చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించే పనులను గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులతో చేపట్టారు. గ్రామంలో రోడ్ల ప్రక్కన చెత్త పేరుకుపోవడం వల్ల దుర్వాసనతో పాటు దోమలు, ఈగలు పెరిగి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, గ్రామస్తులు రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి పంచాయతీ ట్రాక్టర్ వచ్చినప్పుడు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుజ్జుల శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, శుభ్రమైన గ్రామమే ఆరోగ్యకరమైన గ్రామమని, పంచాయితీ పాలకవర్గ సభ్యుల సమన్వయంతో,ప్రజల సహకారంతో గ్రామాన్ని పూర్తిస్థాయిలో పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పంచాయతీ సిబ్బంది పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు.



## గుంతలు పూడ్పించిన సర్పంచ్

**దమ్మపేట, జనవరి 02:**పట్టణ కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ రోడ్డులో, మల్కారం రోడ్డులో దమ్మపేట ప్రధాన రహదారికి, సి సి రోడ్డుకు మధ్యలో ఏర్పడిన గుంతలను సర్పంచ్ పగడాల రమాదేవి దగ్గరే ఉండి కాంక్రీటుతో పూడ్పించారు. ఈ గుంతల వల్ల వాహనదారులు ప్రమాదానికి గురవుతున్నారని గ్రామస్తులు తెలియజేయడంతో వెంటనే స్పందించి రిపేరు చేయించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంగోతు శ్రీనివాసరావు, వార్డు మెంబర్ చర్ల శ్రీనివాసరావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

### కాలువలోకి బోల్తా..

## విద్యార్థుల ప్రాణాలకు ముప్పు!

- స్కూల్ బస్సులో 60 మంది పిల్లలు
- 20 మందికి గాయాలు॥ఔ% ఆసుపత్రికి తరలింపు
- డ్రైవర్ మద్యం మత్తే ప్రమాదానికి కారణమా?



**సత్తుపల్లి జనవరి 02 :** ఖమ్మం జిల్లా వేంసూర్ మండల పరిధిలోని ముద్దులగూడెం గ్రామ సమీపంలో శుక్రవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రైవేట్ పాఠశాల శ్రీ వివేకానంద విద్యాలయానికి చెందిన స్కూల్ బస్సు ప్రమాదవశాత్తు బోల్తా పడింది. గణేష్‌పాడు – సుబ్బాయిగూడెం గ్రామాల మధ్య ఉన్న పంట కాలువలోకి బస్సు దూసుకెళ్లడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో సుమారు 60 మంది విద్యార్థులు ఉన్నట్లు స్థానికులు తెలిపారు. బస్సు ఒక్కసారిగా అదుపు తప్పి కాలువలోకి బోల్తా పడటంతో విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనలో సుమారు 20 మంది విద్యార్థులకు గాయాలు అయినట్లు సమాచారం. గాయపడిన విద్యార్థులను వెంటనే సత్తుపల్లి, వేంసూర్, పెనుబల్లి ప్రాంతాల నుంచి వచ్చిన 108 అంబు లెన్స్ సిబ్బంది పెనుబల్లి మండల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. బస్సు డ్రైవర్ మద్యం సేవించి వాహనం నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని బస్సులో ఉన్న విద్యార్థులు ఆరోపిస్తున్నారు. స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం, డ్రైవర్‌పై పర్యవేక్షణ లేకపోవడమే పిల్లల ప్రాణాలకు ప్రమాదంగా మారిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బస్సు డ్రైవర్ మద్యం సేవించాడా లేదా అనే కోణంలోనూ విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. ఈ ఘటనతో గ్రామాల్లో తీవ్ర కలకలం నెలకొనగా, స్కూల్ బస్సుల భద్రతపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కొబ్బరి సాగుకు కొత్త ఊపిరి

- రాయితీలు పెంచిన కేంద్రం
- జియో ట్యాగ్ తప్పనిసరి నిబంధన
- సాగు పెరిగితేనే తెలంగాణకు ప్రాంతీయ కార్యాలయం



**అశ్వారావుపేట, జనవరి 02:** ఈ ఏడాది నుంచి కొబ్బరి సాగు విస్తీర్ణాన్ని పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం రైతులకు అందించే రాయితీలను పెంచిందని కొబ్బరి అభివృద్ధి మండలి (సీడీబీ) డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మంజునాథ్ రెడ్డి తెలిపారు. ఈ రాయితీలు పొందాలంటే కొబ్బరి క్షేత్రానికి జియో ట్యాగింగ్ తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. కొబ్బరి అభివృద్ధి మండలి తెలంగాణ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం అశ్వారావుపేటలోని కాసాని పద్మశేఖర్ గార్డెన్‌లో కొబ్బరి సముదాయం సాధికారత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ మంజునాథ్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో కొబ్బరి సాగు గణనీయంగా పెరిగితేనే రాష్ట్రంలో ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేసే అవకాశం ఉందని, అందుకు అవసరమైన ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు కొబ్బరి అభివృద్ధి మండలి అమలు చేస్తున్న పథకాలు, కొబ్బరి సాగు విస్తీరానికి సంబంధించిన నిబంధనలు, న్యూక్లియస్ కొబ్బరి విత్తన తోటల స్థాపన, చిన్న స్థాయి కొబ్బరి నర్సరీల ఏర్పాటు, కేరా సురక్ష బీమా పథకం వంటి అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు. కొబ్బరి సాగు ద్వారా రైతులకు స్థిరమైన ఆదాయం సాధ్యమవుతుందని, ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొబ్బరి అభివృద్ధి మండలి అధికారులు ఏడీ రఘుతన్, డీఓ శరత్ హెచ్ ఎన్, హెచ్‌ఈఓ ఈశ్వర్, అలాగే రైతులు తుంబూరు మహేశ్వర రెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్య, తుమ్మ రాంబాబు, ఆళ్ళ నాగేశ్వరరావు, పసుపులేటి ఆదినారాయణ, సీమకుర్తి వెంకటేశ్వరరావు, కాసాని పద్మశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మెనూ పాటిస్తూనే నాణ్యమైన బోధన

- పాఠశాలల్లో సర్పంచ్ ఆకస్మిక తనిఖీ
- మధ్యాహ్న భోజనంపై ప్రత్యేక దృష్టి
- సమస్యల పరిష్కారానికి హామీ



**అశ్వారావుపేట, జనవరి 02:** మెనూ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ విద్యార్థులకు చక్కటి బోధనతో పాటు రుచికరమైన మధ్యాహ్న భోజనం అందించాలని గుమ్మడవల్లి గ్రామ సర్పంచ్ పాయం శ్రీదేవి సూచించారు. అశ్వారావుపేట మండలంలోని జడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్ గుమ్మడవల్లి, అలాగే ప్రాథమిక పాఠశాల గుమ్మడవల్లిని ఆమె సందర్శించి పాఠశాలల పనితీరును పరిశీలించారు. తరగతుల్లో జరుగుతున్న బోధన విధానాన్ని పరిశీలించి విద్యార్థులను ప్రశ్నించి పాఠ్యాంశాలపై అవగాహన స్థాయిని తెలుసుకున్నారు. విద్యా బోధన మరింత మెరుగుపడేలా ఉపాధ్యాయులు నిరంతరం శ్రద్ధ వహించాలని సూచించారు. మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని సైతం పరిశీలించి, భోజనం శుభ్రంగా, రుచికరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని వంట కార్మికులకు సూచనలు చేశారు. పాఠశాలల్లో కొన్ని మౌలిక సదుపాయాల సమస్యలు ఉన్నాయని విద్యార్థులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన సర్పంచ్, ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకుని, మట్టి పోయించే పనులు సహా అవసరమైన మరమ్మతులను త్వరలో చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో నూతనంగా సర్పంచ్ బాధ్యతలు స్వీకరించిన పాయం శ్రీదేవి, గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండి చెన్నారెడ్డి, ఉపసర్పంచ్ మౌనిక, ఎస్కే బాబా, వల్లెపు రాంబాబు, పల్లపు అప్పారావు, సురేష్, శ్రీను, సత్తిబాబు, వీరన్న, పెద్దోడు, కొండేపటి శ్రీదేవి, సత్యనారాయణ, అప్పారావు, సెక్రెటరీ బాబు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## అక్రమ ఇసుక సీజ్

**దమ్మపేట, జనవరి 02:** శుక్రవారం మధ్యాహ్నం దమ్మపేట మండలం, చీపురుగూడెం గ్రామ శివారులో ఆంధ్ర నుండి తెలంగాణ ప్రభుత్వం నుండి ఎటువంటి పర్మిషన్ లేకుండా వస్తున్న ఇసుక లారీ చీపురుగూడెం గ్రామ శివారులో రోడ్డుపై ఇసుక అన్లోడ్ చేశారనే సమాచారం పై అట్టి ప్రదేశం వద్దకు వెళ్ళగా, అక్కడ రోడ్డుపై ఇసుక ఉండి, అక్కడ నుండి లారీ వెళ్ళిపోయినట్లు తెలిసిందని, అట్టి ఇసుకను దమ్మపేట తహసీల్దార్ కు తెలియపరచి వారి సహాయంతో ఆ ఇసుకను సీజ్ చేయడం జరిగిందని, అలాగే అక్రమంగా ఇసుక తీసుకొని వస్తున్న లారీ గురించి ఎంక్వయిరీ చేయడం జరుగుతుందని, ఇట్టి లారీకి సంబంధించి రిజిస్ట్రేషన్ నెంబర్ కూడా తెలిసిందని, ఇట్టి లారీపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని దమ్మపేట ఎస్ ఐ సాయి కిషోర్ రెడ్డి తెలిపారు.



## ఉచిత వైద్య సేవలు అందుబాటులో వెన్నెల హాస్పటల్

**అశ్వారావుపేట, జనవరి 02:** వెన్నెల హాస్పటల్ వైద్యులు గాండ్లగూడెం, అనంతారం గ్రామాల ప్రజలకు ఉచిత ఓపి వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఉచిత ఓపి కోసం గాండ్లగూడెం గ్రామంలో కొనసోత్ నవీన్ వద్ద, అనంతారం గ్రామంలో సర్పంచ్ కార్యాలయంలో స్లిప్స్ అందుబాటులో ఉంటాయని చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించాలని సూచించారు.



## పేకాట స్థావరంపై ఎస్ఐ దాడి

**దమ్మపేట, జనవరి 02:** శుక్రవారం మండల పరిధిలో గల గురవాయిగూడెం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వ్యక్తులపై దాడి చేసి నలుగురు వ్యక్తులను, నాలుగు మోటార్ సైకిళ్ళు, నాలుగు మొబైల్ ఫోన్లు ,11310 రూపాయల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని, ఇంకా ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నారని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ ఐ సాయి కిషోర్ రెడ్డి తెలిపారు.



## మట్టా దయానంద్ విజయకుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**సత్తుపల్లి జనవరి 02 :** రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ పుట్టినరోజు సందరరేగా సత్తుపల్లి మండలం సిద్ధారం గ్రామ గోల్లమూడి మధుబాబు 2 వ వార్డ్ మెంబెర్ గ్రామ ప్రజల తరఫున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## మట్టా దయానంద్ విజయకుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**సత్తుపల్లి జనవరి 02 :** రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ పుట్టినరోజు సందరరేగా వేంసూర్ మండలం రాయుడు పాలెం మద్దాల వెంకటేశ్వర రావు ఆర్ ఎం పి గ్రామ ప్రజల తరఫున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## గ్రామాభివృద్ధే లక్ష్యం

### టంగటూర్‌లో వీధి లైట్ల ఏర్పాటు

**చేవెళ్ల, జనవరి 02:** గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని టంగటూర్ గ్రామ సర్పంచ్ బద్దం హరితకృష్ణ రెడ్డి తెలిపారు. గ్రామంలో కొంతకాలంగా పనిచేయని వీధి లైట్ల కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వెంటనే స్పందించి లైట్ల ఏర్పాటు చేశామని చెప్పారు. రాత్రి వేళల్లో మహిళలు, వృద్ధులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకుని ఈ చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

### జనవరి 5 నుండి అంకంపాలెం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో భద్రాద్రి, ఏలూరు జిల్లాల టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్

**దమ్మపేట, జనవరి 02:** అంకంపాలెం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో భద్రాద్రికొత్తగూడెం, ఏలూరు జిల్లాల స్థాయిలో జనవరి 5 వ తేదీ నుండి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని టోర్నమెంట్ నిర్వాహకులు చరణ్, బాలు, నర్సి, వినోద్, శ్రీను తెలిపారు. టోర్నమెంట్ లో ప్రథమ బహుమతిగా రూ 50,116లు, షీల్డ్ అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ, ద్వితీయ బహుమతిగా రూ. 30,116లు, షీల్డ్ మాజీ జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వర రావు, తృతీయ బహుమతిగా రూ. 20,116లు, షీల్డ్ అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు, నాలుగవ బహుమతిగా రూ. 10,116లు, షీల్డ్ అంకంపాలెం సర్పంచ్ మోకాళ్ళ గురుమూర్తి, ప్రతి మ్యాచ్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, షీల్డ్, బంతులు హై కోర్టు అడ్వకేట్ కాకా రమేష్ స్పాన్సర్ చేస్తున్నారని తెలిపారు. ఇంకా మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కు రూ. 5,116లు కాక వెంకటేశ్వరావు, బెస్ట్ బౌలర్ కు రూ. 3,11లు సున్నం రామారావు, బెస్ట్ బ్యాట్స్మెన్ కు రూ. 3,116లు వెంకటేష్, టీచర్, బెస్ట్ ఫీల్డర్ కు రూ. 3,116లు కట్టం యర్రప్ప, బెస్ట్ కీపర్ కు రూ. 2,116లు కొండ్రు ప్రసాదు బహుమతులు అందిస్తారని తెలిపారు. తమ ఎంట్రీలు జనవరి 4వ తేదీలోగా అందచేయాలని, మరిన్ని వివరాలకు చరణ్ మొబైల్ 7672066806, బాలు మొబైల్ 9182306271, నర్సి మొబైల్ 9182505840, వినోద్ మొబైల్ 9110575303, శ్రీను మొబైల్ 8919477667 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.



## మట్టా దయానంద్ విజయకుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**సత్తుపల్లి జనవరి 02 :** రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ పుట్టినరోజు సందరరేగా సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామ సర్పంచ్ నరుకుళ్ళ రాజేశ్వరి అప్పారావు కిష్టారం గ్రామ ప్రజల తరఫున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

